సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'

TS-20-0147370
# మన మాట
ప్రతి పదం ప్రజల పక్షం
TELANAGANA సంపుటి 7 సంచిక 216
శనివారం | 21 ఫిబ్రవరి | 2026 | పేజీలు : 12
HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది



## పరమాత్మ సంకల్పంతోనే

# జనహితం

### ఆధ్యాత్మిక చింతనతో అన్నింటా విజయాలే

### దైవభక్తి ఉంటే నేర సంస్కృతీ మటుమాయం

సమాజంలో శాంతి కుసుమాలు వికసించాలన్నా..నేర ప్రవృత్తి పోవాలన్నా ప్రతీ ఒక్కరూ దేవుడిపై భక్తితో జీవనాన్ని సాగించాలని కాంగ్రెస్ నేత కొలన్ శ్రీనివాస రెడ్డి పిలుపునిస్తున్నారు. ఎన్నో సామాజిక సేవాకార్యక్రమాలతో అను క్షణం ప్రజలతో మమేకం అయ్యే శ్రీనివాస రెడ్డి ప్రజాసమస్యల పరిష్కారానికి అహోరాత్రులూ శ్రమిస్తున్నారు. అయితే తాను ప్రజలకు సేవ చేయగలగడానికి కారణం దేవుని కరుణా కటాక్షాలే అంటారు శ్రీనివాస రెడ్డి. మనిషికి మంచి సంకల్పం ఉంటే దేవుడి ఆశీస్సులు వాటంతటఅవే వస్తాయని ఆయన అంటున్నారు. రాజకీయాల్లో ఉంటూ నిత్యం ప్రజలతో మమేకం అవుతూ క్షణం తీరిక లేకుండా ఉండే కొలాన్ శ్రీనివాస రెడ్డికి ఆధ్యాత్మిక చింతన చాలా ఎక్కువ. కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలో వివిధ దేవాలయాల్లో ఏ కార్యక్రమం జరిగాన శ్రీనివాస రెడ్డి అక్కడ ఉండాల్సిందే.అంతే కాదు నిజాంపేట లోని కనకదుర్గమ్మ ఆలయంలో కొత్త విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఆయన భుజాలకెత్తు కుని దైవ సంకల్పంతో పూర్తి చేశారు. నియోజక వర్గంలోని అభయాంజనేయ స్వామి ఆలయం..ఉమామహేశ్వర స్వామి ఆలయం..నల్లపోచమ్మ ఆలయాల్లో జరిగే అన్ని రకాల ఉత్సవాలూ ఆయన చేతుల మీదుగానే జరుగుతాయి. ఏటా అయ్యప్ప స్వామి మండల దీక్ష చేసి అభయాంజనేయ స్వామి ఆలయంలో గణపతి హోమం చేసి శబరి యాత్రకు వెళ్లి రావడాన్ని ఒక వ్యాపకంగా పెట్టుకున్న దైవ భక్తుడు కొలన్ శ్రీనివాసరెడ్డి. ఏ ఆలయానికి వెళ్లినా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని..రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు తీసేలా ఆశీర్వదించాలని ముక్కోటి దేవతలనూ ఆయన ప్రార్థిస్తూ ఉంటారు. ఇక పండగలు వస్తే అన్ని ఆలయాల్లోనూ ప్రత్యేక పూజలు చేస్తారు. వినాయక చవితి, విజయదశమిపండగల సందర్భాల్లో నవరాత్రి ఉత్సవాల పేరిట 9 రోజుల పాటు అత్యంత నిష్ఠగా ఉంటూ భక్తి ప్రపత్తులతో పూజలు చేస్తారు. ధర్మకర్తగా ఎన్నో బాధ్యతలు తానే నిర్వర్తిస్తూ ఉంటారు.















## మంచి చేయాలన్న తలంపు ఉంటే

# దేవుడే మన చేత చేయిస్తాడు


### దేవుడిపై మనస్సు లగ్నం చేస్తే నేరాలన్నవే సమాజంలో ఉండవు
















ప్రతీ ఒక్కరూ కులమతాలకతీతంగా వ్యవహరిస్తూ ఎవరు కష్టాల్లో ఉన్నా ఆదుకోవాలంటారు కొలన్ శ్రీనివాస రెడ్డి. ప్రాంతీయ బేఖాలూ చూడకూడదంటారాయన. తన పరిధిలో ప్రజలకు ఏ అవసరం వచ్చినా ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి..అధికారుల వెంట పడి వాటిని సాధిస్తూ ఉంటానని అయితే అదంతా కూడా దేవుని కరుణా కటాక్షాలతోనే సాధ్యమవుతుందని తాను నమ్ముతానంటారు శ్రీనివాస రెడ్డి. సమాజంలో అశాంతి పెరుగుతోంది. దీనికి కారణం నేర ప్రవృత్తి పెరగడమే. మనుషుల్లో అసూయ ద్వేషాలు ఉంటేనే ఎదుటి మనిషిపై ద్వేషాలుంటాయి. అవి లేకపోతే నేరాలన్నవే ఉండవు. అయితే అలా ఉండాలంటే అందరూ దైవారాధన చేయాలంటారు. ఈ లోకాన్ని సృష్టించిన భగవంతుని విస్మరించకూడదంటారాయన మెదడులో మంచి ఆలోచనలు ఉండి..మనసులో పవిత్రమైన భావన ఉండి.. భక్తి ప్రపత్తులతో ధర్మంగా ఉంటే నేరం చేయాలన్న ఆలోచన కూడా మనుషుల్లోకి రాదని శ్రీనివాస రెడ్డి సూచిస్తున్నారు. దైవ భక్తి అనేది కేవలం మత పెద్దలకు సంబంధించిన వ్యవహారమే అనుకుంటే పొరపాటే అంటారాయన. మనుషులందరినీ సృష్టించింది దేవుడే కాబట్టి ఆ దేవుడి చూపిన ధర్మ మార్గంలో ప్రతీ ఒక్కరూ న్యాయంగా నిజాయితీగా వ్యవహరించాలని శ్రీనివాస రెడ్డి అంటున్నారు. శాంతి భద్రతలు బాగున్న దేశాలే అభివృద్ధిలో పరుగులు పెడతాయి. అవి బాగుండాలంటే సమాజంలో ప్రశాంతవాతావరణం ఉండాలి. అది నిజం కావాలంటే అందరూ నిష్కల్మషంగా ఆలోచించాలి. అనవసర అంశా ల జోలికి పోకుండా సద్భావనతో ముందుకు సాగాలని శ్రీనివాస రెడ్డి అంటున్నారు. తల్లి దండ్రులు తమ పిల్లలకు బాల్యం నుంచే దైవ భక్తి వైపు అడుగులు వేయించాలని ఆధ్యాత్మిక చింతన అలవర్చాలని ఆయన అంటున్నారు.





అనిల్ కుమార్ కుంట....
సందేశ్ మీడియా...
93933 44405